రహదారులపై గుంతలను పూడ్చండి

జిల్లాస్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 13: జిల్లాలోని అన్ని రహదారులపై ఉన్న గుంతలను ఈ నెల ఆఖరులోగా పూడ్చాలని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్.. సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్తగూడెంలోని ఐడీవోసీలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు అధికారులు, సంయుక్త పరిశీలకులు సూచించిన వాహన ప్రమాద స్థలాల్లో వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం వెంటనే తగిన అంచనాలు రూపొందించి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు, ఆర్‌టీవో సదానందం, ఈఈలు వెంకటేశ్వరరావు, లాల్‌సింగ్, శ్రీనివాసరావు, తానాజీ, శైలజ పాల్గొన్నారు.

ట్రైబల్ మ్యూజియంలో ఇంటికి భూమి పూజ

మట్టి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 13: ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంలో పాత కాలపు మట్టి ఇంటి నిర్మాణానికి ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం గిరిజన పూజారులు, సీఎంవో వరుణ్‌రెడ్డితో కలిసి ఐటీడీఏ పీవో బి.రాహుల్ బుధవారం భూమి పూజ నిర్వహించారు. ముక్కోటి నాటికి మట్టి ఇంటి నిర్మాణం పూర్తవుతుందని పీవో చెప్పారు. చేపల చెరువు, వంట షెడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముక్కోటి పర్యాటకులు, భక్తులు తప్పనిసరిగా మ్యూజియానికి వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్‌రాజ్, ట్రైకార్ జీఎం శంకర్‌రావు, డీడీ మణెమ్మ, ఈఈ తానాజీ, ఎస్‌వో భాస్కరన్, ఏవో రాంబాబు, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ లక్ష్మీనారాయణ, ఏసీఎంవో రమణయ్య, ఏపీవో (పవర్) ఏఈ మునీర్‌పాషా, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం క్యూరేటర్ వీరాస్వామి పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ' నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

పాల్వంచ రూరల్, నవంబర్ 13: మండలంలోని తోగ్గూడెం తండాలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి అధికారులు చూపిన చొరవతో అడ్డంకులు తొలిగాయి. భవన నిర్మాణానికి మార్గం సుగమమైంది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కొన్నేళ్ల క్రితం ఒక వ్యక్తి 12 గుంటల స్థలం విరాళంగా ఇచ్చాడు. అప్పట్లో ఆ విషయం రికార్డుల్లో పేర్కొనలేదు. కొంతకాలం తర్వాత అదే భూమిని సదరు వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడు. ఆ స్థలం గురించి స్థలదాతతో గ్రామపెద్దలు అనేకసార్లు చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోయింది. ఇటీవల తండాకు అంగన్‌వాడీ భవనం మంజూరైంది. టెండర్లు కూడా జరిగాయి. దీంతో ఆ స్థలాన్ని ఆనుకుని కొంత భూమి ఉండడంతో గ్రామస్తులు ఆ భూమిని భవన నిర్మాణం కోసం ఖరీదు చేసే ప్రయత్నాలను ప్రారంభించారు. తర్వాత గ్రామస్తులకు, స్థల దాతకు చర్చలు జరిగి మొత్తం 14 గుంటల స్థలాన్ని భవన నిర్మాణానికి ఇచ్చేందుకు అంగీకరించడంతో భవన నిర్మాణానికి ఏర్పడ్డ అడ్డంకులు తొలిగాయి. ఇటీవల ఎంపీడీవో, ఎంపీవో, రెవెన్యూ, ఇతర అధికారుల సమక్షంలో అధికారికంగా ఆ భూమిని అంగన్‌వాడీ భవనం నిర్మించేందుకు ఒప్పందపత్రాలు రాసుకుని పంచాయతీకి ఆ భూమిని అప్పగించారు. త్వరలో ప్రజాప్రతినిధితో భవన నిర్మాణానికి భూమి పూజ జరుగనుంది.

'ఏరియా ఆఫీసు'ను సందర్శించిన జీఎం సెక్యూరిటీ

సెక్యూరిటీ గార్డుకు రూ.43 వేల ఆర్థికసాయం అందజేత

రామవరం, నవంబర్ 13: సింగరేణి జీఎం సెక్యూరిటీగా నూతనంగా నియమితులైన చందా లక్ష్మీనారాయణ ఏరియా జీఎం కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు మూడు రోజుల పాపకు అనారోగ్యం సంభవించినందున ఎస్‌అండ్‌పీసీ సింగరేణి గార్డులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, సింగరేణి బాయ్స్, ఏజీఎం ఎఫ్‌అండ్‌ఏ సహకారంతో సదరు గార్డుకు రూ.43 వేల నగదును జీఎంచేతుల మీదుగా అందించారు. ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఏరియా స్థాయి' హాకీ, క్యారమ్స్ పోటీలు

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 13: సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో కొత్తగూడెం కార్పొరేట్, ఏరియా ఉద్యోగులకు ఏరియా హాకీ, క్యారమ్స్ పోటీలను బుధవారం నిర్వహించారు. సీనియర్ స్పోర్ట్స్ ఆఫీసర్ టీ.శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ప్రతిభ కనపర్చిన ఉద్యోగులను ఈ నెల 27న భూపాలపల్లిలో జరిగే కంపెనీ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **పసుపులేటి లక్ష్మీకుమార్**, W/O. పసుపులేటి రామస్వామి, వయస్సు : 41 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 8-31, గౌడబజార్, అశ్వారావుపేట గ్రామ పంచాయితి, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు వార్లీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అశ్వారావుపేట గ్రామ పంచాయితీ, అశ్వారావుపేట గ్రామ కంఠం దాఖలా గౌడ బజార్ యందు నేను నీకు దఖలు పరిచిన ఇ.నెం. 5-100 (Ass.No. 654) దాఖల R.C.C. బిల్డింగ్ అందుకు అనుభందమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం. 156.00 చ॥గ॥లు / 130.43 చ॥మీ॥లు, ఇందులో నిర్మాణమైన R.C.C. బిల్డింగ్ కట్టుబడి వైశాల్యం. 200.00 చ॥గ॥లు, డాక్యుమెంట్ నెం. : 3870/2024 గల సదరు ఆస్తికి హద్దులు : తూర్పు : పసుపులేటి రామస్వామి గారి స్థలం, పడమర : పోదేపల్లి గోపి గారి ఖాళీ స్థలం, ఉత్తరం : పసుపులేటి వెంకటలక్ష్మి కమారి గారి స్థలం, దక్షిణం : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848022542

మునగ సాగును ప్రోత్సహించండి

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 13: మునగ సాగును ప్రోత్సహించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కోరారు. ఆయన బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మునగ సాగు చేస్తామంటూ మండలంలో 340 ఎకరాలకుగాను 200 ఎకరాలకు చెంది రైతులు నుంచి దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. మిగిలిన రైతులకు కూడా అవగాహన కల్పించి, మునగ సాగుకు సిద్ధం చేయాలని కోరారు. ఎంపీవో ప్రసాదరావు, ఏపీవో కాలవర్తి రామచంద్రరావు పాల్గొన్నారు.

KLR PHARMACY COLLEGE
(Approved by PCI, New Delhi & Affiliated to KU, Warangal)
Paloncha - 507115, Bhadradri Kothgudem Dt., T.S.
Mail: klrpharmacy@gmail.com, Phone : 9440754715 & 9247265335

SPOT ADMISSION TG - EAPCET 2024

A few seats are available for Spot admission into B.Pharmacy 1st year & Pharm.D 1st Year. Candidates can attend for spot Admissions on 16-11-2024 at College campus at 10.00 A.M. Admissions will be made as per the guidelines of the Convenor, TGEAPCET-2024. Candidates can send their application to the college before 15-11-2024.

Date : 14-11-2024 **PRINCIPAL**

ప్రియురాలిని హత్య చేసిన ప్రియుడు

శవాన్ని తన పత్తి చేనులో పూడ్చి పెట్టిన నిందితుడు

స్వాతి, నిందితుడు వీరభద్రం(ఫైల్)

దగ్గరుండి మృతదేహాన్ని వెలికి తీయిస్తున్న పోలీసులు

జూలూరుపాడు/ మణుగూరు టౌన్, నవంబర్ 13 : ప్రియురాలిని దారుణంగా హత్య చేసిన ప్రియుడు తన పత్తి చేను లో పూడ్చిపెట్టాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మా చినేనిపేట తండాలో బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. విషయం గ్రామస్తుల ద్వారా బయటకు రావడంతో నిందితుడు వీరభద్రాన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. మాచినేనిపేటతండాకు చెందిన వీరభద్రం, పెద్దపల్లి జిల్లాకు చెందిన స్వాతి(33) ఇద్దరూ ఆరేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. స్వాతికి తోగ్గూడెంకు చెందిన సాంబశివరావుతో వివాహం కాగా.. భర్త మరణించడంతో ఆమె కొత్తగూడెంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో పని చేస్తుండగా వీరభద్రంతో పరిచయం ఏర్పడింది. దీంతో సహజీవనం చేస్తున్న క్రమంలో వారిద్దరి మధ్య గొడవ జరగడంతోనే హత్య జరిగి ఉంటుందనే కోణంలో విచారణ చేపట్టారు. అయితే గతంలో సింగరేణి సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తామని ఓ జంట వద్ద నుంచి రూ.16 లక్షలు తీసుకున్న విషయంలో స్వాతి, వీరభద్రంలు ప్రధాన సూత్రధారులు. వారికి ఉద్యోగం రాకపోవడంతో మోసపోయిన సదరు దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట వద్ద తీసుకున్న రూ.16 లక్షల విషయంలో స్వాతి, వీరభద్రం మధ్య విభేదాలు వచ్చాయని, ఈ క్రమంలోనే స్వాతిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతో హత్య చేసినట్లు పలువురు చెప్పుకుంటున్నారు. బుధవారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, తహసీల్దార్ స్వాతి బిందు, ఆర్ఐ తిరుపతిరావులు సందర్శించి పాతిపెట్టిన ప్రాంతం నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్వాతిని హతమార్చిన నిందితుడు వీరభద్రంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ

అశ్వాపురం: పోలీసుల ప్రదర్శన

అశ్వాపురం, నవంబర్ 13: సైబర్ నేరాలు, డ్రగ్స్, కొత్త చట్టాలపై అవగాహన పెంచేందుకు అశ్వాపురంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని, మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని, కొత్త చట్టాలను తెలుకుని ఉండాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు. ఎస్సైలు రవూఫ్, తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టేకులపల్లి, నవంబర్ 13: టేకులపల్లిలో ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాలతో కాలిగే అనర్థాలపై ఎస్సై అవగాహన కల్పించారు.

పినపాక, నవంబర్ 13: ఈబయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎక్స్‌లెంట్ పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కరకగూడెం ఎస్సై రాజేందర్, ఎక్స్‌లెంట్ స్కూల్స్ డైరెక్టర్ యూసుఫ్, ప్రిన్సిపాల్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 13: మణుగూరు సీఐ ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు బుధవారం ప్రదర్శన, అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు.

దమ్మపేట రూరల్, నవంబర్ 13: దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దమ్మూపేటలో బుధవారం దమ్మపేట ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్య సేవలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

రామయ్యను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

భద్రాచలం, నవంబర్ 13: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం వద్ద చైర్మన్, సభ్యులు నమస్కరించుకునన్నారు. గర్భగుడిలో పూజలు నిర్వహించారు. వారికి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఆలయంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ, అభయాంజనేయస్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో రమాదేవి, ఐటీడీఏ డీడీ మణెమ్మ, ఏవో రాంబాబు, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఏసీఎంవో రమణయ్య, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, ఏటీడీవో చంద్రమోహన్, తహసీల్దార్ శ్రీనివాస్, దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, ఆర్ఐ నర్సింహారావు పాల్గొన్నారు.

భద్రాద్రి రామాలయంలో డిజిటల్ సేవలు ప్రారంభం

భద్రాచలం, నవంబర్ 13: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిజిటల్ సేవలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆలయ ఈవో రమాదేవి కలిసి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఇప్పటికే ఆలయంలో ఆన్‌లైన్ సేవలను భక్తులకు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. తాజాగా.. అన్నదానం, ప్రొటోకాల్, వస్త్రాల సమర్పణ సేవలను తీసుకొచ్చినట్లు చెప్పారు. భక్తులు ముందుగా తమ ముఖాన్ని డిజిటల్ కెమెరాలో చూపించి అన్నదాన టికెట్లు పొందేలా ఈ-సేవలు ఉంటాయన్నారు. వీఐపీల ప్రొటోకాల్ విభాగాన్ని సైతం ఆన్‌లైన్ చేశామన్నారు. వీఐపీలు ఎంతమంది, ఎవరి ద్వారా దర్శనం చేసుకుంటున్నారు..? ఎంతమంది అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు..? ఎంత మంది ఎంత విలువగల వస్త్రాలను స్వామి వారికి సమర్పిస్తున్నారు..? తదితర వివరాలను సులభంగా తెలుసుకునేలా ఈ-సేవలు ఉంటాయన్నారు. ఆలయ ఈఈ రవీందర్, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఏవో భవానీరామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు కిరీటం బహూకరణ

భద్రాచలం, నవంబర్ 13: భద్రాచలం సీతారామచంద్రస్వామికి సంస్కృత పండితులు ఎస్‌జీటీ శ్రీమన్నారాయణ, ఆయన కుటుంబీకులు రూ.1,46,800 వ్యయంతో చేయించిన వెండిపై బంగారుపూత పూసిన తల పాగా కిరీటాన్ని స్వామి వారికి బుధవారం బహూకరించారు. దీనిని ఆలయ ఈవో రమాదేవి స్వీకరించారు. దర్బారు సేవలో స్వామి వారికి ఈ కిరీటాన్ని ఉపయోగించనన్నట్లు చెప్పారు.

శ్రీ జగన్మోహిని అవతారంలో స్వామి వారు

క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి వారు బుధవారం జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అలంకరణలో ఉన్న స్వామి వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు.

సీపీఐ నూరేళ్ల ఉత్సవం

భద్రాచలం, నవంబర్ 13: సీపీఐ ఆవిర్భవించి నూరేళ్లైన సందర్భంగా భద్రాచలంలోని డివిజన్ కార్యాలయంలో బుధవారం జిల్లా కార్యవర్గ సభ్యుడు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన వేడుక జరిగింది. జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా మాట్లాడుతూ.. పార్టీ నూరేళ్ల ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. డివిజన్ కార్యదర్శిగా కల్లూరి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. నాయకులు బొల్లోజు అయోధ్య, తోట మల్లికార్జునరావు, రావులపల్లి రవికుమార్, నరాటి ప్రసాద్, ఆచంటి ప్రసాద్, సూపా పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

గోదావరి సమీపంలో గుర్తుతెలియని మృతదేహం

భద్రాచలం, నవంబర్ 13: భద్రాచలంలోని గోదావరి నది సమీపంలో గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇతడి వయస్సు 50 నుంచి 55 ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు. చామన ఛాయ రంగుతో ఉన్నాడని, నలుపు-తెలుపు రంగు జట్టు ఉందని, పసుపు పచ్చ రంగు నిలువు గీతల చొక్కా, గడల లుంగీ ధరించాడని, మృతదేహం పక్కన లగేజీ బ్యాగు ఉందని వివరించారు. మరిన్ని వివరాలకు స్టేషన్ సెల్ నంబర్ 87126 82106లో సంప్రదించవచ్చని సూచించారు.

విద్యార్థులకు అనుభవ పూర్వక అభ్యాసాలు వివరించాలి

ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భద్రాద్రి డీఈవో


ఉపాధ్యాయులకు కిట్లను అందజేస్తున్న డీఈవో

పాల్వంచ, నవంబర్ 13: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ స్కూళ్లలో చదివే విద్యార్థులకు అనుభవ పూర్వకమైన అభ్యాసాలను వివరించాలని భద్రాద్రి డీఈవో వెంకటేశ్వరచారి సూచించారు. తద్వారా వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఇందుకోసం శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాన్య, గణితశాస్త్రాల ప్రయోగాలపై పాల్వంచ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు నవ, జన్య సంస్థలు తమ సీఎస్ఆర్‌లో భాగంగా పాల్వంచ నవభారత్ పబ్లిక్ స్కూల్లో బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాల్వంచ మండలంలో 12 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు అనుభవ పూర్వకమైన అభ్యాసాలపై ప్రఖ్యాత జన్య ఫౌండేషన్ సహకారంతో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. సామాన్య, గణిత శాస్త్రాల ప్రయోగాల కోసం ఆయా పాఠశాలలకు 300 కిట్లను అందజేయనున్నట్లు చెప్పారు. ఆయా సంస్థల బాధ్యులు, విద్యాశాఖ అధికారులు సురేందర్, ప్రసాద్, నాగరాజు, కిరణ్, ఎన్‌వీఎస్‌రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు హాజరుశాతాన్ని పెంచుకోవాలి: డీఐఈవో

పాల్వంచ రూరల్, నవంబర్ 13: విద్యార్థులు కళాశాలలో క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై హాజరుశాతాన్ని పెంచుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీఐఈవో) వెంకటేశ్వరావు సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. నిత్యం కళాశాలకు రెగ్యులర్‌గా హాజరై లెక్చరర్లు చెప్పే పాఠాలు శ్రద్ధతో వినాలని సూచించారు. దీంతో జ్ఞానపకశక్తితోపాటు పాఠ్యాంశాల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. అనంతరం వృత్తి విద్యాకోర్సుల బోధన గురించి అధ్యాపకులతో చర్చించారు. కళాశాల, సిబ్బంది రికార్డులను పరిశీలించారు. కళాశాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి ప్రిన్సిపాల్ శంకర్ వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పర్సంటేజీలపై ఆర్‌జేడీ విచారణ

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): మహిళా, శిశు సంక్షేమ శాఖపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆర్‌జేడీ ఝాన్సీలక్ష్మి ఐడీవోసీలో బుధవారం విచారణ చేపట్టారు. పాల్వంచ ప్రాజెక్టులో గతంలో పనిచేసిన సీడీపీవో, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ టీచర్ల వద్ద పర్సంటేజీలు తీసుకున్నట్లు వచ్చిన ఆరోపణలు మీడియా ద్వారా బహిర్గతం కావడంతో ఆమె విచారణ చేపట్టారు. టేకులపల్లి, కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టుల్లో కూడా సూపర్‌వైజర్ల పనితీరుపై ఆమె విచారణ చేశారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు కొత్తగూడెం, పాల్వంచ ప్రాజెక్టుల పరిధిలోని పదిసర్కిళ్లలో పనిచేసిన టీచర్లు, సూపర్‌వైజర్లు, సీడీపీవోలను వేర్వేరుగా పిలిచి విచారణ చేశారు. పాల్వంచ ప్రాజెక్టు పరిధిలో టీచర్లు ఇంటి అద్దె, గ్యాస్ బిల్లుల విషయంలో పర్సంటేజీలు అధికారులకు ఫోన్ పే ద్వారా చెల్లించినట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. దీనిపై టీచర్లను వేరుగా విచారణ చేశారు. కొత్తగూడెం అర్బన్ పరిధిలో సూపర్‌వైజర్లు టీచర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆర్‌జేడీ వెల్లడించారు.

'ఉత్కంఠ భరితంగా ఇంజినీర్స్ అసోసియేషన్ ఎన్నికలు'

పాల్వంచ, నవంబర్ 13: కేటీపీఎస్‌లో జరిగిన ఇంజినీర్స్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఇంజినీర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. కేటీపీఎస్ 5, 6 దశలల సీఈ ప్రభాకర్‌రావు, ఏడో దశ సీఈ వెంకటేశ్వరరావు సైతం క్యూలో నిలబడి తమ ఓటు హక్కున వినియోగించుకున్నారు. ఏఈ నుంచి సీఈ వరకు కేటీపీఎస్ 5, 6, 7 దశల్లోని ఇంజినీర్లు ఓటు వేసేందుకు రావడంతో పోలింగ్ కేంద్రం అంతా కోలాహలంగా మారింది. 5, 6 దశల్లో మొత్తం 345 మంది ఓటర్లకు గాను 298 మంది వినియోగించుకున్నారు. ఏడో దశలో 287 మంది ఓటర్లకు గాను 260 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **25 నవంబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1955	షేక్ హుస్సేన్	66592	07-జూన్-24	18.1	17.5
2	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1913	షేక్ హుస్సేన్	109304	07-జూన్-24	19.3	18.7
3	ఖమ్మం	xxxxxxxxxxxxx7754	గద్దే విజయ్ కుమార్	158357	25-అక్టోబర్-24	34.8	31.3
4	సత్తుపల్లి	xxxxxxxxxxxxx6417	షేక్ మౌలాలి	84499	25-అక్టోబర్-24	17	16.4
5	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1917	షేక్ మౌలాలి	75402	25-అక్టోబర్-24	15.1	14.6
6	మధిర TG	xxxxxxxxxxxxx2795	జూపల్లి నరసింహారావు	121828.1	25-అక్టోబర్-24	29.7	26.16
7	సత్తుపల్లి	xxxxxxxxxxxxx0783	యామవరపు తిరుమలసాయి	124978	25-అక్టోబర్-24	26	24.6
8	కొత్తగూడెం	xxxxxxxxxxxxx1217	కందుకూరి నరేష్	119339	01-అక్టోబర్-24	28.8	24
9	పాల్వంచ TG	xxxxxxxxxxxxx4517	కందుకూరి నరేష్